

2లో

## శివలింగాన్ని చుట్టి అలరించిన నాగుపాము

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 17 బుధవారం సంపుటి : 28 సంచిక : 171

# సర్వసభ్య సమావేశమా... వైసీపీ సమావేశమా..?

### - పోలీసులతో వాగ్వివాదానికి దిగిన టీడీపీ నాయకులు





అగ్ని న్యూస్, పుల్లలచెరువు: ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీఓ ఒక వైసీపీ కార్యక్రమంగా నిర్వహించారని టీడీపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు.ఎంపీడీఓ ఇంకా అధికారం వైసీపీదే అన్నట్లు వ్యవహరించడం, వైసీపీ కలర్ల ఫ్లెక్సీ తో కార్యక్రమం నిర్వహించడం పట్ల కూటమి శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశాయి.ఎంపీడీఓ పూర్తిగా వైసీపీ కి వన్ సైడ్ గా వైసీపీ కార్యక్రమం గా నిర్వహించడం, వీటికి తోడు సీఐ, ఎస్సై వైసీపీ నాయకులకు వత్తాసు పలకడం తీవ్ర కలకలం రేపింది. కార్యాలయం ఆవరణలో 100 మంది వైసీపీ నాయకులు ఉన్నా, అక్కడ ఉన్న 10 మంది టీడీపీ 2లో

# కొండేపల్లి సచివాలయం తనిఖీ చేసిన ఈఓఆర్డీ

### - అగ్ని కథనం పై స్పందన



అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని కొండేపల్లి గ్రామంలోని సచివాలయంలో సిబ్బంది సమయానికి కార్యాలయానికి రావడం లేదంటూ అగ్ని పత్రికలో వచ్చిన కథనానికి ఈఓఆర్డీ రామ్మోహన్ రెడ్డి స్పందించారు.ఆయన మంగళవారం కొండేపల్లి సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు పట్టిని పరిశీలించారు. ఉద్యోగస్తులు సమయానికి కార్యాలయానికి రావాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొండేపల్లి సచివాలయ సిబ్బంది

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### - సర్వసభ్య సమావేశంలో అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల




2లో

# పరిపాలన సౌలభ్యం కోసం అంతర్గత బదిలీలు

### - అగ్ని కథనంపై కమీషనర్ స్పందన



అగ్ని న్యూస్,మార్కాపురం: పరిపాలన సౌలభ్యం కోసం అంతర్గత బదిలీలు చేశామని, అదీనూ ఇన్చార్జీ లుగా బదిలీ చేశామని మార్కాపురం మున్సిపల్ కమిషనర్ కిరణ్ తెలిపారు. అగ్ని పత్రికలో వచ్చిన వార్తకి 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

17 బుధవారం , జులై 2024

## శివలింగాన్ని చుట్టి అలరించిన నాగుపాము

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రం లో అద్భుత దృశ్యం చోటుచేసుకుంది. శ్రీశైల ఆలయ పరిసరాల్లోని వజ్రాల గంగమ్మ ఆలయ సమీపంలో ఉన్న చంద్ర లింగానికి నాగుపాము చుట్టుకుంది. పరమశివుడి కంఠాభరణంగా ఉండే నాగుపాము శివలింగాన్ని చుట్టుకుని పడగ విప్పడం తో భక్తులు ఆసక్తిగా తిలకించారు. 'ఓం నమఃశివాయ' అంటూ నామస్మరణ చేశారు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని భక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు.

## సర్వసభ్య సమావేశమా... వైసీపీ సమావేశమా..?

**మొదటి పేజి తరువాయి**

నాయకులపై పోలీసులు దురుసుగా వ్యవహారించారని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అక్కడి నుండి వెళ్లి పోవాలంటూ గొడవకు దిగేలా వ్యవహరించారని, దీంతో పోలీసులకు టీడీపీ నాయకులకు వాగ్వాదం జరిగింది. అధికారులు, పోలీసులను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్,వైసీపీ కార్యక్రమంగా నిర్వహించు కోవడంపై కూటమి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇంకావైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు వ్యవహారించడం తగదని, కార్యక్రమ విధివిధానాలకు విరుద్ధంగా నిర్వహించారని మండిపడ్డారు.

## కొండేపల్లి సచివాలయం తనిఖీ చేసిన ఈఓఆర్డి

**మొదటి పేజి తరువాయి**

సమయానికి విధులకు హాజరవుతున్నారని, అయితే విధి నిర్వహణలో భాగంగా తాహసిల్దార్ కార్యాలయానికి, ఎంపీడీవో కార్యాలయానికి,ఇతర అధికారికకార్యక్రమాలకు వెళ్లినప్పుడు సిబ్బంది అందుబాటులో లేరు అంటూ కథనాలు ఇచ్చారని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో సిబ్బంది సమయానికి కార్యాలయానికి రావడం, ప్రజలకు అందుబాటులో ఉండడం పట్ల దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం ఆయన రామచంద్రపురం సచివాలయం కూడా తనిఖీ చేశారు.

## ప్రజా సమస్యల  పరిష్కారానికి కృషి చేయండి

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, గిద్దలూరు: అధికారులు, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సూచించారు.  రాచర్ల మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ సమావేశానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలం లోనిప్రజా సమస్యలపై అధికారులతో చర్చించారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణమే కృషి చేయాలని సూచించారు.సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే అధికారులకు హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు.

## పరిపాలన సౌలభ్యం కోసం అంతర్గత బదిలీలు

**మొదటి పేజి తరువాయి**

మున్సిపల్ కమిషనర్ వివరణ ఇచ్చారు. మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో సచివాలయం టు సచివాలయం సిబ్బందిని పరిపాలన సౌలభ్యం కోసం ట్రాన్స్ఫర్ చేసుకోవడానికి మాకు అవకాశం ఉందని, జిల్లా టు జిల్లా లేదా మున్సిపాలిటీ టు మున్సిపాలిటీ మార్చాలంటే బ్యాన్‌తీయాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.

## అధికారుల తీరుపై జనం పెదవి విరుపు



అగ్ని న్యూస్,గిద్దలూరు: స్థానిక రిజిస్టర్ కార్యాలయంలో ఉదయం 10:40 నిమిషాల సమయం గడిచినా కూడా అధికారులు ఎవరూ విధులకు హాజరు కాలేదు. ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న కూడా అధికారులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని  ప్రజల్లో తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అధికారులు సమయపాలన పాటించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## దాడికి నిరసనగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

అగ్ని న్యూస్,మార్కాపురం: బెజవాడ బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు పుప్పాల శ్రీనివాస రావు, పిల్లి సుధాకర్,వై.పూర్ణ మహేష్ లపై జరిగిన అమానుష దాడికి నిరసనగా మంగళవారం పట్టణ బార్అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను  బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపని కాశయ్య,యద్దనపూడి  అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలంగా  వున్న నాలుగు స్తంభాల్లో ఒకటైన న్యాయ వ్యవస్థపై దాడి జరగడం అమానుషమని ఆందోళన వ్యక్తం చేశారు ఈ దాడి న్యాయవాదులందరినీ తీవ్ర ఆందోళనకు గురిచేసిందని,ఈ సంఘటనను ప్రజాస్వామ్య వాదులందరూ ముక్త కంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు.దాడులు చేయడం ద్వారా న్యాయ వ్యవస్థను అదుపు చేయాలను కోవడం మూర్కత్వానికి నిదర్శనమని అన్నారు. న్యాయవాదులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని బార్అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపని కాశయ్య, వై .అనిల్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మడి రవీంద్ర నాథ్,మాజీ అధ్యక్షులు కె .శ్రీనివాస చౌదరి, ఎస్ కె యూసఫ్ అలీ, సీనియర్ న్యాయవాదులు సయ్యద్ అలీ జహీర్, శివరాత్రి ప్రసాద్,ఇమ్మడి శెట్టి నాగేశ్వర రావు, కడియం రామయ్య, వల్లభనేని కాశయ్య, తోట ఉషా శ్రీ,వై.వెంకటేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి,బత్తుల రామిరెడ్డి తో పాటు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# పాలంక తిరునాలకు వెళ్లే యాత్రికులు ప్లాస్టిక్ వస్తువులు తీసుకురావద్దు

- సబ్ డి.ఫ్.ఓ వేణు




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నాగార్జునసాగర్ – శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యం పరిధిలోని గంజివారిపల్లి అటవీ క్షేత్రంలో వెలసిన పాలంకలో తొలిఏకాదశి ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్స్, ప్లాస్టిక్ లగేజీ సంచులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ వాటర్ పాకెట్స్, ప్లాస్టిక్ బిస్కెట్స్ పాకెట్స్, మొదలగునవి ఏవిధమైన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసుకోని రావద్దని దోర్నాల సబ్ డి.ఫ్.ఓ వేణు తెలిపారు. అదేవిదంగా పెద్దపులుల అభయారణ్యంలో మద్యపానం, దుమపానం, వంట వండుట, రాత్రిళ్ళు బస చేయుట నిషేధమైనవి. నడిచి వెళ్లే యత్రికులకు ప్రవేశం లేదని తెలిపారు. బైక్ లకురూ. 200 జీబులకు ల రూ. 800 పర్యావరణ నిర్వహణ రుసుమును చెల్లిచాలన్నారు.

## డాక్టర్ మొర్రి పిచ్చయ్య ను సన్మానించిన పద్మశ్రీ సంతోష్ యాదవ్



అగ్ని న్యూస్,ఒంగోలు: ఎవరెస్టు శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన ప్రపంచంలోనే ఏకైక మహిళ పద్మశ్రీ సంతోష్ యాదవ్ ఇటీవల ఒంగోలు నగరం లో జై శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 10 వ తరగతి విద్యార్థుల ప్రతిభ అవార్డుల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలి కొండపల్లెలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం చెట్లు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. జీవితంలో ఎవరైనా ఉన్నత శిఖరాల అధిరోహించాలంటే పట్టుదలతో వారి లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ దేశంకృష్ణారావు,డాక్టర్ పెరుగు మురళీకృష్ణ , డాక్టర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- కమీషనర్ కిరణ్ ను కోరిన బిజెపీ నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలో కోతులు, కుక్కలు, దోమల బెడదతో పాటు ట్రాఫిక్ అంతరాయం తో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారని, మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పివికృష్ణారావు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అనేక వీధులలో కోతులు,శునకాలు స్వైర విహారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, వర్షాలు పడటంతో మురుగునీరు చేరి దోమలు వ్యాపించి ప్రజల రక్తం పీలుస్తున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నిటి పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాక పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉందని, మున్సిపల్ స్థలాల్లో నిర్మాణాలు నిర్మించడం వలన రోడ్లు కుచించుకుపోయి ట్రాఫిక్ అంతరాయం ఎక్కువగా ఉందని అన్నారు. గోవులు రోడ్లపై సంచరిస్తుండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని గోవులను గోశాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొంతల కృష్ణ, మద్దెల లక్ష్మీదేవి,పట్టణ ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారావు, ముస్లిం మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు భాష,మీడియా కన్వీనర్ రామకృష్ణ, బీహార్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పంట సాగు దారు హక్కు పత్రంపై అవగాహన సమావేశం



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలం లోని దేవరాజు గట్టు రైతు సేవా కేంద్రం నందు పంట సాగు దారు హక్కు పత్రం పై వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకోవడం వల్ల కౌలు రైతులు విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అట్టి వాటిని సబ్సిడీలో పొందడమే కాక పంట నష్టం ఇన్పుట్ సబ్సిడీ, ఫసల్ బీమా వంటివి కూడా అందజేయబడతాయని తెలిపారు. సిసిఆర్సి కార్డు ఇచ్చే భూ యజమాని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అది కేవలం 11 నెలలు మాత్రమే పనిచేస్తుందని యజమాని నిశ్చింతగా కౌలుదారుడు కార్డు లబ్ధి పొందేలా చేయవచ్చని తెలియజేశారు. అదే విధంగా మన మండలంలో 1023 సిసిఆర్సి సి సి ఆర్ సి కార్డులు టార్గెట్ ఇవ్వబడిందని కావున సకాలంలో ఇది చేరుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సి సి ఆర్ సి కార్డు కావాల్సిన రైతులు మీ గ్రామంలోని విఆర్ఓ ను సంప్రదించి కార్డు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా పెద్దారవీడు మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో కందులు, మినుములు కావలసిన రైతులు వెంటనే నమోదు చేయించుకొని డబ్బులు కట్టిన యెడల రెండు రోజులుగా విత్తనాలు మీకు అందజేయబడతాయని తెలిపారు. కందులు మనకు ముఖ్యంగా ఎల్ ఆర్ జి–52 అనే రకం ఏపీ సీడ్స్ నుంచి మనకు అందుబాటులో ఉందని ఇది కేజీ ధర 139.80 రూ ..కాగ మనకు 30 శాతం సబ్సిడీలో 97.86 రూపాయలకి పెద్దారవీడు మండలానికి విత్తనాలు రావడం జరిగింది అని తెలియజేయడంతో పాటు దేవరాజ్ గట్టులోని రైతు సేవా కేంద్రం రైతులకు కంది విత్తనాలు వ్యవసాయ అధికారి నాయకుల ఆధ్వర్యంలో రైతులకు అందజేయడం జరిగింది. అంతేకాక అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల టిడిపి కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ జీవీ. రెడ్డి ,వీఆర్వో బి.రమాదేవి పట్టు పరిశ్రమ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth

17 బుధవారం , జులై 2024

## ప్రెస్ క్లబ్ కోసం తహసిల్దార్ ను కలసిన

# బీజేపీ నాయకులు




అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణము లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని గత నెల 29 న జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్, సబ్ కలెక్టర్ కు లేఖ పంపించారు. గిద్దలూరు తహసీల్దార్ కు లెటర్ వచ్చిన విషయం తెలుసుకొని త్వరగా ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమము లో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు,పట్టణ ఉపాధ్యక్షులు మునగ నూరి రామకృష్ణ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, ఆంధ్ర ప్రభ డివిజన్ రిపోర్టర్ సురే కృష్ణా రావు, టీ వీ 9 రిపోర్టర్ రసూల్, ఖాజా, రమేష్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా అపరిశుభ్రంగా మారిన రోడ్డు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని పాముల పల్లె రోడ్డు పాత సత్యనారాయణ సినిమా టాకీస్ ప్రక్కన సిమెంట్ రోడ్ , డ్రైనేజ్ కాలువలు లేక పోవడం తో చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం బురదతో నీరు కూడా పాచి పట్టి అస్తవ్యస్తంగా మారింది. చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం బురద మయంగా మారి వర్షపు నీరంతా దాదాపుగా నెల రోజులు పాటు రోడ్లపై నిలవడం వలన అక్కడ దుర్గంధ వాసన వెదజల్లుతూ దోమలు కూడా ఉత్పత్తి అవుతున్నాయి. ఇక్కడే సెయింట్ పాల్స్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కూడా ఉండడంతో ఈ పాఠశాలకు వచ్చే పిల్లలకు కూడా ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ నీటి నిల్వ లేకుండా పరిశుభ్రం చేసి శానిటేషన్ చేసి సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుచున్నారు.

# సి సి ఆర్ సి హక్కుపత్రాలపై అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మండల పరిధిలోని నలగుంట్ల, వై చెర్లోపల్లి గ్రామాల నందు మంగళవారం నాడు కౌలు రైతుల హక్కు పత్రాల మంజూరు పై మండల వ్యవసాయ అధికారి డి హరి జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా కౌలు రైతులు తాము సాగు చేసే భూముల పైన కౌలు సాగు హక్కు దారుల పత్రాలను గ్రామ రెవిన్యూ అధికారుల నుండి పొందాలని ఆ విధంగా పొందడం వలన భవిష్యత్తులో వారు సాగు చేసే పంటలను ఈ పంట నమోదు ప్రభుత్వం నుండి వచ్చు రాయితీలు పంటల బీమా సౌకర్యములు తమ పేరు పైనే నమోదు చేసుకోవడం వీలు పడుతుందని కనక ప్రతి ఒక్క రైతు తమ యొక్క సాగు భూములపై కౌలు రైతు పంటల సాగు హక్కు పత్రాన్ని తప్పనిసరిగా పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఆనందరావు గ్రామ వ్యవసాయ సహాయకులు మల్లు నాయక్, వి ఎస్ ఏ షద్రక్ బాబ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పులి దాడిలో బాధితుల నష్టపరిహార చెక్కుల పంపిణీ



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల : మండల పరిధిలోని నల్లగుంట్ల, వై చెర్లోపల్లి గ్రామాలకు చెందిన రైతులకు, చిన్న మంతనాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పులి దాడిలో పశువులను నష్టపోయిన వారికినష్టపరిహారం చెక్కులను మంగళవారం ఎఫ్ఆర్ఓ ప్రసన్న జ్యోతి పంపిణీ చేశారు. ఈ పంపిణీలో భాగంగా ఎనిమిది మంది పశు యజమానులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. చెక్కులు పొందిన వారు జంగాల హనుమంతు 20వేలు, 30వేలు, వంటేరు రాఘవ హనుమంత్ 30వేలు, 30వేలు,వెన్నం పెద్ద జడలయ్య25వేలు, జంగాల రాజు20వేలు, జంగా వెంకటేశ్వర్లు 25వేలు, జంగా పోలురాజు 25వేలు మొత్తం ఎనిమిది మందికి రెండు లక్షల 5 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించినట్లు ఎఫ్ఆర్ఓ ప్రసన్న జ్యోతి తెలిపారు.అటవీ సమీప గ్రామాలలోని రైతులు తమ పశువులను అడవిలోనికి తోలరాదని ఏవైనా అటవీ మృగాల బారిన పడిన ఎడల రైతులు అటవీ జంతువులకు హాని కలిగించేటువంటి పనులను చేయకూడదని వారు రైతులకు సూచించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల తెదేపా నాయకుడు బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, ఆయా గ్రామాల పశుపోషకులు ఎఫ్ బి ఓ ఎస్ కే తానీష తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## పండుగల సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్, మార్కాపురం: తొలి ఏకాదశి, మొహరం పండుగల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు హిందూ, ముస్లిం లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు.

## పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- హిందూ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కే పి



అగ్ని న్యూస్, గిద్దలూరు: హిందువులకు పవిత్రమైన తొలి ఏకాదశి పండుగను,ముస్లింలు మొహరం పండుగను ప్రశాంత వాతావరణము లో నిర్వహించుకోవాలని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందూ, ముస్లింలు వారి వారి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పండుగలను కుటుంబ సమేతంగా నిర్వహించుకోవడం ద్వారా మంచి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## తొలి ఏకాదశి.. మొహరం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం : హిందువుల తొలి పండుగగా ఖ్యాతిచెందిన తొలి ఏకాదశి పండుగకు ప్రత్యేక స్థానమున్నది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశులలో ఆషాడ శుద్ధ ఏకాదశినాటి నుండి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలలపాటు క్షీర సాగరంలో శేషతల్పంపై శయనిస్తాడు. ఈ రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించినచో విశేష ఫలితాలు మనకు కలుగుతాయని పురాణాలు తెలియజేస్తూన్నాయి.కావున మార్కాపురం నియోజకవర్గ ప్రజలందరూ తొలి ఏకాదశి రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించి, విశేష ఫలితాలు పొందవలసినదిగా కోరుచూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ముస్లిం లు జరుపుకునే మొహరం పండుగ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

RK అగ్ని న్యూస్ The Power Of Truth

17 బుధవారం , జులై 2024




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)

RK అగ్ని న్యూస్ The Power Of Truth

17 బుధవారం, జులై 2024

## జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ కి ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీసు శాఖ



అగ్ని న్యూస్,ఒంగోలు: జిల్లా ఎస్పీ సుమిత్ బదిలీ నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోలీస్ లు అధికారులు, సిబ్బంది సంపూర్ణ సహకారం అందించడం వలన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించ గలిగామని, పోలీస్ యంత్రాంగం సహకారాన్ని జిల్లా ఎస్పీ కొనియాడారు. శాంతి భద్రత, నేరాల నియంత్రణ, బందోబస్తు, ఎలక్షన్ సమయంలో సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించారని,దీనికి హెూం గార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## వీరిశెట్టి కాలేజీ విద్యార్థి ని అభినందించిన కందుల.. ఇమ్మడి



అగ్ని న్యూస్,మార్కాపురం:పొదిలి వీరిశెట్టి జూనియర్ కాలేజీ విద్యార్థిని మద్దుల డింపుల్ కు ఐఐటి (జెఈఈ అడ్వాన్స్) ఢిల్లీలో కంప్యూటర్ బ్రాంచ్ లో సీటు వచ్చిన సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, జనసేన పార్టీ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ అధినేతలు బెల్లంకొండ విజయలక్ష్మి శ్రీనివాస్, జనసేన నాయకులు సోమరౌతు ధర్మారావు , కల్లూరి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే



అగ్ని న్యూస్,రాచర్ల: సర్వసభ్య సమావేశానికి హాజరైన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని రాచర్ల విలేకరులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. తమ సమస్యలకు సంపూర్ణ సహకారం అందించాలని ప్రభుత్వపరంగా తమకు అందాల్సిన పథకాలను అందే విధంగా చూడాలని కోరారు. స్పందించిన ఆయన తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేకరులు జి ప్రసాద్ రావు, ఎస్ కె రఫీ, ఎలగపాటి రమేష్, మాగులూరి శ్రీకాంత్, షేక్ ఖాదర్ వలీ, నరసింహమూర్తి, ఎస్ కాశిరెడ్డి, బి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: తొలి ఏకాదశి, మొహరం పండుగల సందర్భంగా ప్రజలకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మతస్తులు తమ పండుగలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి అని అన్నారు.



## పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ప్రజలు తొలి ఏకాదశి, మొహరం పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆకాంక్షించారు. ఆయన మంగళవారం మీడియాలో మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని ఆనందోత్సవాలతో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)